క్లుప్తంగా

రేపు జాజిరెడ్డిగూడెంలో హాథ్ సే హాథ్ జోడో యాత్ర



మాట్లాడుతున్న మోరపాక సత్యం

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో ఈ నెల 4న జరిగే హాథ్ సే హాథ్ జోడో యాత్రను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోరపాక సత్యం కోరారు. హాథ్ సే హాథ్ జోడో యాత్ర విజయవంతానికై ఆదివారం అర్వపల్లిలో పార్టీ మండల సమావేశాన్ని నిర్వహించారు. టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో యాత్ర జరుగుతుందని చెప్పారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మండల యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు శిగ నసీర్ గౌడ్, సర్పంచ్ గుయ్యాని బాబు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ధరలు పెంచొద్దని వినతి

కోదాడరూరల్ : కేంద్ర ప్రభుత్వం పెంచిన టోల్‌గేట్ ధరలను ఉపసంహరించుకునే విధంగా ఒత్తిడి తీసుకురావాలని కోరుతూ లారీ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామినేని శ్రీనివాసరావు ఆదివారం ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. పెరుగుతున్న ఆయిల్ ధరలు, కరోనా కాలంలో జరిగిన నష్టంతో ఇంకా కోలుకోలేదని, కేంద్రం పెంచిన టోల్ చార్జిలను వెనక్కి తీసుకోకపోతే దేశ వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని అన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



నివాళులర్పిస్తున్న వట్టె జానయ్య యాదవ్

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం గ్రామానికి చెందిన సింగిల్ విండో డైరెక్టర్ కొమ్ము సైదులు మాతృమూర్తి కొమ్ము గంగమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఆదివారం బాధిత కుటుంబాన్ని డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్ పరామర్శించి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ షరీఫుద్దీన్, ఉప సర్పంచ్ పేర్ల లింగయ్య, పేర్ల శ్రీధర్, బొల్లక లింగయ్య, పేర్ల లింగయ్య, పేర్ల గణేష్, మల్లయ్య, మున్నా సుధీర్, సతీష్, అప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడికి సన్మానం



అశోక్‌ను సన్మానిస్తున్న నాయకులు

భానుపురి : సూర్యాపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రెండవసారి ఎన్నికైన గొండ్రియాల అశోక్, ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన పోలెబోయిన నర్సయ్యలను జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి బండారు రాజా మాట్లాడారు. సూర్యాపేట బార్ అసోసియేషన్‌కు మరిన్ని సేవలందించాలని, న్యాయవాదుల సమస్యలను పరిష్కరిస్తూ అందరికీ అందుబాటులో ఉండాలన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకుడు మొరిశెట్టి శ్రీనివాస్, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు మీలా వంశీ, ఉపాధ్యక్షుడు దేవరశెట్టి సత్యనారాయణ, గోపారపు రాజు, బోనగిరి విజయ్ కుమార్, గుండా వెంకన్న, బొల్లం సురేష్ పాల్గొన్నారు.

'ఇంటింటికీ బీజేపీ' పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

కోదాడఅర్బన్ : పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో పల్లెపల్లెకు ఓబీసీ – ఇంటింటికీ బీజేపీ కార్యక్రమ పోస్టర్‌ను ఆదివారం ఆ సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఓబీసీ బీజేపీ జిల్లా అధ్యక్షుడు అంబళ్ల నరేష్‌గౌడ్ మాట్లాడుతూ.. నరేంద్రమోదీ ప్రభుత్వం ఓబీసీల కోసం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి గడపకు తీసుకెళ్లడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమాన్ని పార్టీ ఓబీసీ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నాయకులు బి.కృష్ణయ్య, డి.సత్యనారాయణ, ఎం.శ్రీనివాస్, లక్ష్మణ్, కల్యాణ్, రవికుమార్, సురేష్, రాధాకృష్ణ, రవి, పిచ్చయ్య, వీరబాబు, పవన్, శ్రీను, రవి తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా సీసీ రోడ్ల నిర్మాణం

- గ్రామాల్లో కొనసాగుతున్న సీసీ రోడ్లు, డ్రెయినేజీల పనులు
- వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు
- ఆనందం వ్యక్తం చేస్తున్న ప్రజలు



పెన్‌పహాడ్‌లో సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న పంచాయతీ రాజ్ ఏఈ గోపి

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని గ్రామాల్లో వీధులన్నీ సీసీ రోడ్ల కళను సంతరించుకుంటున్నాయి. దీంతో ఆయా గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంతో పాటు అనంతారం, అన్నారం, నారాయణగూడెం, దోసపహాడ్, అనాజిపురం, మాచారం, సింగారెడ్డిపాలెం, దూపహాడ్, గాజులమల్కాపురం, చీదెళ్ల, తంగెళ్లగూడెం, చెట్లముకుందాపురం, భక్తళాపురం గ్రామాల్లో ఇప్పటికే సీసీ రోడ్ల పనులు పూర్తయ్యాయి. రంగయ్యగూడెం, మోర్సకుంట తండా, జల్మాలకుంట తండా, గూడెపుకుంట తండా, న్యూబంజారాహిల్స్, మహ్మదాపురం, దుబ్బతండా, మేగ్యాతండా, ధర్మాపురం, పొట్లపహాడ్, లింగాల తదితర గ్రామాల్లో పనులు పురోగతిలో ఉన్నాయి. మొత్తం రూ.4 కోట్ల 20 లక్షల వ్యయంతో సీసీరోడ్లు, డ్రెయినేజీల పనులు కొనసాగుతున్నాయి. ప్రతి గ్రామ పంచాయతీకి రూ. 5 లక్షల నుంచి రూ. 30లక్షల వరకు నిధులు మంజూరు కావడం విశేషం. ఆ నిధులతో సీసీ రోడ్ల నిర్మాణాలు, డ్రెయినేజీల ఏర్పాటు తదితర పనులను యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్నారు. వేగవంతంగా పనులు పూర్తయ్యేలా ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకుంటున్నారు.

పనులు పూర్తి చేశాం



ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పనులు చేపట్టి నిర్దిష్ట సమయానికి పూర్తి చేశాం. సీసీ రోడ్లు, సైడ్ డ్రెయినేజీల పనులు పూర్తయ్యాయి. దీంతో గ్రామంలో వీధులన్నీ నూతన కళను సంతరించుకున్నాయి.

– పరెడ్డి సీతారాంరెడ్డి, సర్పంచ్, చీదెళ్ల

త్వరితగతిన పూర్తి చేయాలి



గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి. గ్రామాల్లో చేపట్టిన పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి. పనులను ప్రజాప్రతినిధులు నిరంతరం పర్యవేక్షించాలి. పనులు త్వరగా పూర్తయ్యేలా సర్పంచ్‌లు చర్యలు తీసుకోవాలి.

– గోపి, పీఆర్ ఏఈ, పెన్‌పహాడ్

ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చా



రాపర్తి శ్రీనివాస్‌గౌడ్‌ను బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట : ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చానని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. రాపర్తి శ్రీనివాస్‌గౌడ్ బీజేపీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా తాళ్లగడ్డలో ఆదివారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి హాజరై మాట్లాడారు. రోడ్డు విస్తరణ సమయంలో నిర్మించిన డివైడర్‌ను తొలగించడంతో పాటు తాళ్లగడ్డ ప్రాంత వాసులు ఆరాధ్య దైవంగా కొలిచే ముత్యాలమ్మ తల్లి ముఖ ద్వార నిర్మాణానికి త్వరలోనే శంకుస్థాపన చేస్తానని ప్రకటించారు. మెడికల్ కళాశాల, ట్యాంక్ బండ్, రహదారుల విస్తరణతో కంపచెట్లతో నిండిపోయిన తాళ్లగడ్డ నేడు బంగారు గడ్డగా మారిందన్నారు. స్థానిక కౌన్సిలర్ రాపర్తి శ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, నాయకులు వైవీ, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, పార్టీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు సవరాల సత్యనారాయణ, బూర బాలసైదులుగౌడ్, జెడ్పీ వైస్‌చైర్మన్ వెంకటనారాయణగౌడ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, బైరు వెంకన్నగౌడ్, దుర్గయ్య గౌడ్, శెనగాని రాంబాబుగౌడ్, నాగయ్యగౌడ్, అయూబ్‌ఖాన్, పల్స వెంకన్న, కౌన్సిలర్లు యాదగిరి, భరత్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం



అర్వపల్లి : నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కిశోర్



మద్దిరాల : పోలుమల్లలో..

అర్వపల్లి : బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకు ఎలాంటి ఆపద వచ్చినా అండగా ఉంటామని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. అర్వపల్లి ఎంపీటీసీ కనుకు పద్మశ్రీనివాస్ అత్త కనుకు యల్లమ్మ ఇటీవల మరణించడంతో ఆదివారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. యల్లమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్య యాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్ బైరబోయిన సునీతరామలింగయ్య, బొడ్డు రామలింగయ్య, కేవీ, కదారి నరేష్, ఉపసర్పంచ్ పులిచర్ల ప్రభాకర్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మద్దిరాల : పోలుమల్ల గ్రామానికి చెందిన అడిషనల్ డీసీపీ పాలకూరి నారాయణ మాతృమూర్తి పాలకూరి అంతమ్మ ఇటీవల మృతి చెందింది. దీంతో ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ ఆదివారం ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్ఏ.రజాక్, వైస్‌ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, దుగ్యాల రవీందర్‌రావు, ఆకుల ఉప్పలయ్య, పాతూరి లింగారెడ్డి, శ్రీరాములు, చామకూరి సుధీర్, తాళ్లపెల్లి యాదగిరి, రేసు వెంకన్న, రేసు ఉపేందర్, పాలబిందెల శ్రీనివాస్, నల్ల మధు రెడ్డి ఉన్నారు.

ఘనంగా మట్టల పండుగ



నాగారం : వర్ధమానుకోటలో మట్టల పండుగ సందర్భంగా ర్యాలీ నిర్వహిస్తున్న క్రైస్తవులు



చివ్వెంల : ఖాసింపేట గ్రామంలో మట్టలతో ర్యాలీ నిర్వహిస్తున్న క్రైస్తవులు

నాగారం : వర్ధమానుకోట గ్రామంలోని సీఎస్ఐ చర్చి ఆధ్వర్యంలో భక్తులు ఆదివారం మట్టల పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా క్రైస్తవులు చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, పూలు, ఖర్జూర, ఈత మట్టలతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీఎస్ఐ చర్చి పాస్టర్ వినీల్‌జాయ్ మాట్లాడారు. ఏసుక్రీస్తు జెరూసలేం పట్టణంలో ప్రవేశించిన సందర్భంగా, ఈస్టర్‌డే కంటే ముందు వచ్చే ఆదివారంను పరిశుద్ధ ఆదివారంగా భావిస్తూ మట్టల పండుగ జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు ఉయ్యాల కర్ణాకర్, గాదరి శ్రీను, రెడ్డిమల్ల నర్సయ్య, ఉయ్యాల సుదర్శన్, ఆనందం, జక్కుల సైదులు, మెట్టు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

చివ్వెంల : చివ్వెంల మండల పరిధిలోని ఖాసింపేట గ్రామంలో ఆదివారం క్రైస్తవులు మట్టల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఈత మట్టలు, ఖర్జూర మట్టలు, తాటి మట్టలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడారు. ఈస్టర్ పండుగ ముందు వచ్చే ఆదివారం రోజున మట్టల పండుగగా జరుపుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బిషప్ డాక్టర్ దుర్గం ప్రభాకర్, సాగర్, తీతు, నాగరాజు, సుధాకర్, ప్రసాద్, ఉపేందర్, బాబు, యేసు పాదం, రాజు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

ఆగని ఇసుక అక్రమ రవాణా

తిరుమలగిరి : తిరుమలగిరి మండలం తాటిపాముల శివారులో బిక్కేరు వాగు నుంచి ఇసుక అక్రమ రవాణా విచ్చలవిడిగా సాగుతోంది. ఎలాంటి అనుమతులు లేకుండా, పగలు, రాత్రి తేడా లేకుండా ఇసుకను దూర ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఇసుకను తీయవద్దని ప్రజా ప్రతినిధులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా ఇసుక అక్రమ రవాణా మాత్రం ఆగడం లేదు. ఇసుక తరలించే ట్రాక్టర్ల డ్రైవర్లు కనీసం డ్రైవింగ్ లైసెన్స్ లేకుండానే ఇష్టానుసారంగా ట్రాక్టర్ నడుపుతున్నారు. అధికారులు స్పందించి ఇసుక ట్రాక్టర్లపై కేసులు నమోదు చేయాలని, భూగర్భ జలాలు రక్షించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్

ప్రజావ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటం

కోదాడ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై కాంగ్రెస్ పార్టీ రాజీలేని పోరాటం చేస్తుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. ఆదివారం పట్టణ పరిధిలోని 19వ వార్డులో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. ప్రజల కష్టాలు తీరాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఒక్కటే మార్గమన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, కౌన్సిలర్లు కందుల కోటేశ్వరరావు, కోళ్ల కోటిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, బాగ్దాద్, బాజాన్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి



అర్వపల్లిలోని కేజీబీవీ కేంద్రంలో హాల్ టికెట్ నంబర్లు వేస్తున్న అధికారులు

అర్వపల్లి : సోమవారం నుంచి జరిగే పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈఓ బి. బాలునాయక్ చెప్పారు. ఆదివారం అర్వపల్లిలోని జెడ్పీహెచ్ఎస్, కేజీబీవీ పరీక్ష కేంద్రాల్లో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ రెండు కేంద్రాల్లో జాజిరెడ్డిగూడెం ఉమ్మడి మండలానికి సంబంధించిన 344 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు చెప్పారు. ఉదయం 8.30 గంటలకు విద్యార్థులు కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. కాగా పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధిస్తున్నట్లు ఎస్ఐ బి. అంజిరెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఓలు, సీఎస్‌లు వెంకన్న, రాంబాబు, నారాయణ, వెంకటి, సిబ్బంది సీహెచ్. నర్సింహరాజు, పగిళ్ల సైదులు, ఎం. నవీన్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాధికారి ఐ.శాంతయ్య తెలిపారు. తిరుమలగిరిలో 4 పరీక్ష కేంద్రాల్లో 630 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతారని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని అన్నారు. విద్యార్థులు పరీక్ష కేంద్రానికి గంట ముందే చేరుకోవాలని కోరారు.

జిల్లా మహాసభను జయప్రదం చేయాలి



అర్వపల్లి : కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు



నాగారంలో..

అర్వపల్లి : సూర్యాపేటలోని ఐఎంఏ ఫంక్షన్‌హాల్‌లో ఈ నెల 9న జరిగే తెలంగాణ ఆర్ఎంపీ, పీఎంపీ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం 11వ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పుప్పాల లక్ష్మీనర్సయ్య, ప్రధాన కార్యదర్శి పాలిశెట్టి రాజేందర్ కోరారు. ఈ మేరకు ఆదివారం అర్వపల్లిలో మహాసభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ మహాసభకు మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎంపీ లింగయ్యయాదవ్, ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ హాజరవుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రహమతుల్లా, చంద్రయ్య, డాంగే, జిల్లా ప్రచార కార్యదర్శి జేరిపోతుల లక్ష్మణ్‌గౌడ్, మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు మద్దెల రవి, బాసాని లక్ష్మణ్, మహంకాళి వెంకన్న, స్వామి, కామేశ్వర్‌రావు, గుర్రం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

నాగారం : సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఈ నెల 9న జరిగే గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా మహాసభను జయప్రదం చేయాలని గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు పుప్పాల లక్ష్మీనర్సయ్య కోరారు. ఆదివారం మండల కేంద్రంలోని రహదారిబంగ్లాలో జిల్లా మహాసభ కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఆర్ఎంపీ వైద్యులకు పారామెడికల్ శిక్షణ షెడ్యూల్‌ను విడుదల చేసి, గుర్తింపు కార్డులను జారీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలిశెట్టి రాజేందర్, మండల అధ్యక్షుడు తీగుళ్ల ప్రశాంత్, పులుసు శేఖర్, వెంకన్న, రహమతుల్లా, చంద్రయ్య, డాంగే, వెంకటేశ్వర్లు, లక్ష్మణ్, వెంకన్న, నాగుల్‌మీరా తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : జిల్లా కేంద్రంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్‌లో ఈ నెల 9న నిర్వహించే ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా 11వ మహాసభను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పుప్పాల లక్ష్మీనర్సయ్య, ప్రధాన కార్యదర్శి పాలిశెట్టి రాజేందర్ కోరారు. ఆదివారం మండల కేంద్రంలో మహాసభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వేల్ఫేర్ అసోసియేషన్ నాయకులు రహమతుల్లా, చిలువేరు చంద్రయ్య, బెల్లంకొండ డాంగ్యే, ఎస్‌కే నాగుల్‌మీరా, రేసు ఉపేందర్, జటంగి కృష్ణ, బండపల్లి వెంకటేశ్వర్లు, బత్తుల విజయ్‌కుమార్, లక్ష్మణ్, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : ఈ నెల 9న జిల్లా కేంద్రంలో నిర్వహించే ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా 11వ మహాసభను విజయవంతం చేయాలని ఆర్ఎంపీల సంఘం జిల్లా అధ్యక్షుడు పుప్పాల లక్ష్మీనర్సయ్య కోరారు. ఆదివారం మండల కేంద్రంలో మహాసభకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలిశెట్టి రాజేందర్, సహాధ్యక్షులు రహమతుల్లా, కోశాధికారి శిలివేరు చంద్రయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ డాన్గే, మండల అధ్యక్షుడు రేసు ఉపేందర్‌గౌడ్, ఉపాధ్యక్షుడు గుండ్ల అంజయ్య, రాజబాబురెడ్డి, నాగుల్‌మీరా, పులుసు శేఖర్, శ్రీనివాస్, దేవేందర్, వెంకట నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

7న బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

నూతనకల్ : మండల కేంద్రంలో ఈ నెల 7న నిర్వహించే బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మున్నా మల్లయ్య యాదవ్, ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి కోరారు. ఆదివారం మండల కేంద్రంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. సమ్మేళనానికి కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యే విధంగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కనకటి వెంకన్న, చూడి లింగారెడ్డి, బత్తుల సాయిలుగౌడ్, బద్దం ప్రశాంత్ రెడ్డి, గుగులోతు సురేందర్‌నాయక్, తాడూరి లింగయ్య, కొంపెల్లి రాంరెడ్డి, సర్దానాయక్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మున్నా మల్లయ్యయాదవ్

తొలి బహుజన విప్లవ వీరుడు సర్దార్ పాపన్న



తుంగతుర్తిలో సర్దార్ పాపన్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గౌడ సంఘం నాయకులు



పెన్‌పహాడ్‌లో..



నూతనకల్‌లో..



ఆత్మకూరులో..

తుంగతుర్తి : పేద వర్గాల కోసం తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా నిరంతరం శ్రమించిన తెలంగాణ తొలి బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు గుండగాని రాములుగౌడ్ అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న 313వ వర్ధంతి సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, గౌడ సంఘం నాయకులు శ్రీనివాస్, జలేందర్, వెంకన్న, తొట్ల సుధాకర్, సైదులు, రమేష్, వీరయ్య, వెంకన్న, శ్రీను, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సర్వాయి పాపన్న ఆశయాలను సాధించాలి

ఆత్మకూర్ (ఎస్) : బహుజన ముద్దుబిడ్డ సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు జలగం మల్లేష్ గౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో గౌడ జన హక్కుల పోరాట సమితి మండల శాఖ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి సోమన్న, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్, మండల నాయకులు అబ్బగాని భిక్షం, గిలకత్తుల జానయ్య, గునగంటి శ్రీను, గుణగంటి భిక్షం, బుడిగ వెంకన్న, గిలకత్తుల భిక్షం, గునగంటి వెంకటనర్సు, కొల్లు నాగయ్య, పొన్నం వెంకన్న, గునగంటి మల్లయ్య, బట్టిపల్లి రవి, గునగంటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : బహుజన రాజ్యస్థాపకుడు సర్దార్ సర్వాయి పాపన్న ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు పాడిశెట్టి సైదులుగౌడ్ కోరారు. కల్లుగీత కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో సర్వాయి పాపన్న 313వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బోడ సైదులుగౌడ్, బోడ పరశురాములుగౌడ్, చామకూరి మల్లయ్య గౌడ్, శెనగాని రాంబాబుగౌడ్, దండెంపల్లి దేవేందర్ గౌడ్, లింగస్వామిగౌడ్, మామిడి సైదులుగౌడ్, చామకూరి లింగయ్యగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : సర్దార్ సర్వాయి పాపన్న ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు చిత్తలూరి నారాయణగౌడ్ కోరారు. సర్వాయి పాపన్న వర్ధంతి సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడజన హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షుడు బిక్కి బుచ్చయ్యగౌడ్, మండల అధ్యక్షుడు పులుసు లింగమల్లయ్యగౌడ్, చెవగాని వెంకటేశ్వర్లు, అనంతుల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లల ఆరోగ్య రక్షణకు 'పోషణ్ పక్వాడ'



ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

తిరుమలగిరి : పిల్లల్లో పోషకాహార లోపంతో అనేక సమస్యలు ఏర్పడుతున్నాయి. బరువు తక్కువగా ఉండటం, ఎదుగుదల లోపించడం తదితర సమస్యలు తలెత్తుతున్నాయి. బాలల్లో పోషకాహార లోపం అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం 2018లో పోషణ్ అభియాన్ ప్రారంభించి మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా అమలు చేస్తోంది. ఈ మేరకు తుంగతుర్తి సెక్టార్ పరిధిలో గత నెల 20 నుంచి మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ్ పేరుతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు గ్రామాల్లో పోషకాహార లోపం ఉన్న చిన్నారులను గుర్తించి వారికి అందించాల్సిన పౌష్టికాహారంపై తల్లిదండ్రులకు వివరిస్తున్నారు. వయస్సు, ఎత్తుకు తగిన బరువు ఉండి పోషకాహార లోపం లేని చిన్నారులను గుర్తించి వెల్‌బేబీ పురస్కారాన్ని అందిస్తున్నారు. పోషక విలువలు అత్యధికంగా ఉన్న కొర్రలు, అరికెలు, జొన్నలు, సజ్జలు, రాగులు, కుసుములు, పండు కొర్రలు తదితరాలను పిల్లలకు అందించాలని సూచిస్తున్నారు. ఈ మేరకు గ్రామాల్లో అవగాహన సదస్సులు, ర్యాలీలతో విస్తృత ప్రచారం చేస్తున్నారు. పోషణ్ పక్వాడ్‌పై విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహిస్తున్నారు. ప్రతిరోజూ అంగన్‌వాడీ కేంద్రాలను సూపర్‌వైజర్లు సందర్శించేలా చర్యలు చేపడున్నారు.

పోషకాహారంపై అవగాహన

గత నెల 23 నుంచి పోషణ్ పక్వాడ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం. పాఠశాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు చిరు ధాన్యాలు, పోషకాల ప్రాముఖ్యతపై వివరిస్తున్నాం. పిల్లల్లో పోషక లోపం లేకుండా తల్లిదండ్రులు చూసుకోవాలి. అంగన్‌వాడీ కేంద్రాల సేవలను వినియోగించుకోవాలి.

– ఖైరున్నిసా, సూపర్‌వైజర్, తిరుమలగిరి

సౌకర్యాలు కల్పించాలి

దురాజ్‌పల్లి : పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పోలెబోయిన కిరణ్ తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని న్యూడెమోక్రసీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పరీక్ష కేంద్రాల్లో మంచి నీరు, బెంచీలు, విశాలమైన తరగతి గదులు, ఫ్యాన్లు, లైట్లు వంటి సౌకర్యాలు ఉండాలన్నారు. ప్రతి విద్యార్థికి ప్రభుత్వమే ఉచితంగా మాస్కులు ఇవ్వాలన్నారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులకు హాల్ టికెట్స్ ఇవ్వకుండా డబ్బుల కోసం వేధించడం మానుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ డివిజన్ అధ్యక్షుడు పిడమర్తి భరత్, బొంత అజయ్, శివ, భరత్, సందీప్, శివ సాయి, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కిరణ్

ప్రతి గడపలో వైఎస్సార్ అభిమానులు



మాట్లాడుతున్న పిట్ట రాంరెడ్డి

భానుపురి : వైఎస్ రాజశేఖరరెడ్డి అభిమానులు ప్రతి ఇంటి గడపలో ఉంటారని వైఎస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, సూర్యాపేట నియోజకవర్గ కోఆర్డినేటర్ పిట్ట రాంరెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేసే నాయకురాలు షర్మిల మాత్రమేనని అన్నారు. రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని తెలిపారు. హామీలు నెరవేర్చడంలో సీఎం కేసీఆర్ పూర్తిగా విఫలమైనందుకే తెలంగాణలో వైఎస్సార్ తెలంగాణ పార్టీ ఏర్పాటు చేశామని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఇక్కడ దోచుకున్నది చాలదని దేశంలో దోచుకోవాలని చూస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరం లింగారెడ్డి, మేరెళ్ల శ్రీనివాస్, గంగాధర్ యాదవ్, తండు భాస్కర్, తాడూరి జనార్ధనాచారి, సంజీవ, మీసాల ప్రసాద్, ఎండీ రఫీ పాల్గొన్నారు.

పనుల పరిశీలన

కోదాడఅర్బన్ : పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మిస్తున్న తరగతి గదుల నిర్మాణాన్ని ఆదివారం మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి పరిశీలించారు. ఆయనతో పాటు మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, కాంట్రాక్టర్ ఒంటిపులి శ్రీనివాసరావు, క్రీడాకారులు ఉన్నారు.